www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

## పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

## పేపర్ – II

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

**సూచన: i)** మీకు ఇచ్చిన 2 గంటల 45 నిమిషాల్లో మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30

**I. అవగాహన – ప్రతిస్పందన (చదవడం – అవగాహన చేసుకోవడం)** **20 మార్కులు**

**అ) కింది పేరాను చదివి ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

రావణుడి బాణశక్తికి సుగ్రీవుడు మూర్ఛపోయాడు. శ్రీరాముడు విల్లందుకున్నాడు. అన్నను వారించి లక్ష్మణుడు రావణుడిని ఎదురించడానికి పూనుకున్నాడు. వానర సేన మీద శరవర్షధార కురిపిస్తున్నాడు రావణుడు. ఆంజనేయుడు రావణుడి ధాటికి అడ్డుకట్ట వేశాడు. అరచేతితో హనుమంతుడిని బలంగా చరచాడు రావణుడు. మారుతి చలించిపోయాడు. అయినా క్షణంలో తేరుకున్నాడు. అరచేతితో రావణుడిని ఒకదెబ్బ వేశాడు. దశగ్రీవుడు కంపించిపోయాడు. తేరుకుని "వానరా! భళా, నాకు శత్రువువే అయినా నీ శక్తిని మెచ్చుకుంటున్నా"అని యుద్ధ స్ఫూర్తిని చాటాడు రావణుడు.

ప్రశ్నలు

**1.** రావణుడి బాణశక్తికి మూర్ఛపోయింది ఎవరు?

**2.** శరవర్షధార కురిపించిందెవరు?

**3.** ఎవరి శక్తిని రావణుడు మెచ్చుకున్నాడు?

**4.** పై పేరాలో యుద్ధ స్ఫూర్తిని చాటిందెవరు?

**5.** పై పేరాకు పేరును సూచించండి.

**ఆ) కింది పేరాను చదివి 5 ప్రశ్నలు తయారు చేయండి.** **5 × 1 = 5**

దేశ భాషలో పరిపాలన, విద్యాబోధన, సమాచార వినిమయం వీటి ప్రాముఖ్యత రోజురోజుకీ పెరిగిపోతుంది. అన్ని రంగాల్లో భాష బహుముఖంగా వినియోగంలో ఉంది. ఈనాడు భాషా ప్రయోగ రంగాలు విస్తరిస్తున్నాయి. ఆయా స్థాయుల్లో విద్యార్థుల మానసిక స్థాయిని దృష్టిలో ఉంచుకుని భాషా పాఠ్యగ్రంథాలను రూపొందించాల్సి ఉంది. భిన్నమైన శైలులు, భిన్నమైన ప్రక్రియలకు చెందిన పాఠ్యాంశాలను భాషా పాఠ్య గ్రంథాల్లో చేర్చాలి. ఆధునిక వచనరచనా శైలిని విద్యార్థులకు పరిచయం చేయడం అత్యవసరం. పాఠ్యాంశాలు సమకాలీన సామాజిక దృష్టికి అభ్యంతరకరమైనవి కాకుండా ఉండాలి.

ప్రశ్నలు

**6.** …………………

**7.** …………………

**8.** …………………

**9.** …………………

**10.** …………………

www.eenadupratibha.net

**ఇ) కింది పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించి భావం రాయండి.** **1 × 5 = 5**

**11.** తెలగాణమ్మున గడ్డిపోచయును ....... దివిన్

**ఈ) కింది పద్యాన్ని చదివి అర్థం చేసుకోండి. ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి.** **5 × 1 = 5**

కమలములు నీట బాసిన
కమలాప్తుని రశ్మిసోకి కమలిన భంగిన్
తమ తమ నెలవులు తప్పిన
దమ మిత్రులు శత్రులౌట తథ్యము సుమతీ!

**12.** నీటిని కమలములు విడిచిపెడితే ఏమవుతుంది?

**13.** 'కమలాప్తుడు' విడదీయండి.

**14.** ఎప్పుడు మిత్రులు శత్రువులు అవుతారు?

**15.** ఈ పద్యానికి శీర్షిక పెట్టండి.

**16.** 'సుమతీ శతకం' రాసిందెవరు?

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత **10 మార్కులు**

**కిందివాటిలో ఏవైనా రెండు ప్రశ్నలకు జవాబులు రాయండి.** **2 × 5 = 10**

**17.** చెరువుల ప్రాముఖ్యాన్ని తెలుపుతూ నినాదాలు రాయండి.

**18.** ఇటీవల జరిగిన ఏదైనా సంఘటన ఆధారంగా సంపాదకీయ వ్యాసం తయారు చేయండి.

**19.** 'జీవన భాష్యం' పాఠం ఆధారంగా మీరు తెలుసుకున్న విషయాలను వివరిస్తూ మిత్రుడికి లేఖ రాయండి.

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | గరిష్ఠ మార్కులు: 10

**III. భాషాంశాలు (వ్యాకరణం)** **(10 మార్కులు)**

**అ) కిందివాటికి సరైన సమాధానాలను గుర్తించండి.** **5 × 1 = 5**

**20.** 'నీరవుతుంది' ఏ సంధి పదం? ( )

ఎ) సవర్ణదీర్ఘ సంధి బి) గుణ సంధి సి) అకార సంధి డి) ఉకార సంధి

**21.** కిందివాటిలో రుగాగమసంధికి సంబంధించిన పదం గుర్తించండి. ( )

ఎ) అవ్విధంబు బి) బుద్ధిమంతురాలు సి) ఏకైక డి) కాలుసేతులు

**22.** కిందివాటిలో బహువ్రీహి సమాస పదం గుర్తించండి. ( )

ఎ) దశదిక్కులు బి) కమలానన సి) కాశీపట్టణం డి) భోజనశాల

**23.** 'వదాన్యోత్తముడు' ఏ సమాసం? ( )

ఎ) ప్రథమా తత్పురుష సమాసం బి) షష్ఠీ తత్పురుష సమాసం

సి) ద్వంద్వ సమాసం డి) బహువ్రీహి సమాసం

**24.** మత్తేభంలో వచ్చే గణాలు ఏవి? ( )

ఎ) నజభజజజర బి) భరనభభరవ సి) సభరనమయవ డి) మసజసతతగ

**ఆ) కిందివాటిని అడిగిన విధంగా రాయండి.** **5 × 1 = 5**

**25.** చౌదరి ప్రయోగం చేశాడు (కర్మణి వాక్యంగా మార్చండి)

**26.** 'నేను వస్తాను' అని శశి దర్శన్‌తో అన్నాడు (పరోక్ష కథనంలోకి మార్చండి)

**27.** స్వభావోక్తి అలంకార లక్షణం రాయండి.

**28.** 'తల్లి ఒడి వంటి పల్లెసీమల్నొదిలి తరలి వచ్చిన పేద రైతులూ' - ఇందులోని అలంకారాన్ని గుర్తించండి.

**29.** 'తెలగాణా! భవదీయ పుత్రకులలో తీండ్రించు వైప్లవ్య సం' - ఈ పద్యపాదానికి గురువు లఘువులు గుర్తించి, గణవిభజన చేసి, ఏ పద్యపాదమో తెలపండి.

## పార్టు – B

### జవాబులు

20–డి; 21–బి; 22–బి; 23–బి; 24–సి

**25:** ప్రయోగం చౌదరి చేత చేయబడ్డది.

**26:** తాను వస్తానని శశి దర్శన్‌తో అన్నాడు.

**27:** విషయాన్ని ఉన్నది ఉన్నట్లుగా వర్ణించడాన్ని స్వభావోక్తి అలంకారం అంటారు.

**28:** ఉపమ అలంకారం

**29.**

| స | భ | ర | న | మ | య | వ |
|---|---|---|---|---|---|---|
| I I U | U I I | U I U | I I I | U U U | I U U | I U |
| తె ల గా | ణా! భ వ | దీ య పు | త్ర కు ల | లో తీం డ్రిం | చు వై ప్ల | వ్య సం |

★ పై పద్యం మత్తేభం

www.eenadupratibha.net